# ఖోఖోలో ఫార్మసీ విద్యార్థుల ప్రతిభ



**బహుమతులు సాధించిన విద్యార్థులతో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్**

చేబ్రోలు : తమ విద్యార్థులు క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించినట్లు విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాసబాబు తెలిపారు. వడ్లమూడి విజ్ఞాన్‌ఫార్మసీ కళాశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు ఇటీవల సెయింట్‌మేరిస్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన కాకినాడ జేఎన్‌టీయూ పరిధిలో నిర్వహించిన క్రీడా పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. త్రోబాల్, ఖోఖో పోటీల్లో ద్వితీయ స్థానం సాధించారని తెలిపారు. టెన్నికాయిట్‌లో మొదటి బహుమతి సాధించినట్లు చెప్పారు. ప్రతిభ చూపిన విద్యార్థులను చైర్మన్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

సాక్షి : 22-03-17